# ఎప్పుడూ ఇంతే





నాకు జయరాంమాట జ్ఞాపకం వచ్చినప్పుడల్లా, అతని పెళ్ళిమాటే ఆలోచనకు వస్తుంది. మేము కాలేజీలో చదువుకునే రోజుల్లో, రాజకీయాలతో పాటు సాంఘిక సమస్యల మీద కూడా విపరీతంగా చర్చించుకునేవాళ్ళం. తెలిసీ తెలియని రోజుల్లో ఎవరికి వారే గొప్ప. నిజానికి అజ్ఞానంలోనే విపరీతమైన ఆనందం వుందనుకుంటాను. మగవాళ్ళు, పెళ్ళిళ్ళు, వీటిని గురించి తర్జనభర్జన జరిగేది. మగవాళ్ళు పెళ్ళెప్పుడు

ఇసుకపల్లి
లక్ష్మీనరసింహశాస్త్రి

చేసుకోవాలి అనే ప్రశ్నమీద చాలా చమత్కారంగా వాగ్వివాదము జరుగుతూ వుండేది. మగవాళ్ళకు పెళ్ళి తొందరేమి లేదోయ్ అని మా జయరాం చాలా తేలికగా అనేవాడు. అప్పట్లో అతనికి వచ్చిన సంబంధాన్ని ఆ సిద్ధాంతంమీద, ఖాతరు చెయ్యలేదు. తర్వాత తర్వాత అతను అనుకున్నవి ఏవీ జరగలేదు. ఇంకా ఇప్పటికీ పెళ్ళి కాలేదు. తలోరకంగా తలోకమాట అంటున్నారుకూడా, అతను తీవ్రంగా బాధ పడుతూ వుంటాడు. ఏ క్షణానో, ఇంకా పెళ్ళి చేసుకుంటే బాగుంటుందని అతనికి అనిపించి వుంటుంది.

ఇట్లాగే ఆలోచించుకుంటూ కన్ను మూసి నట్టున్నాను. కలకూడా వచ్చేసింది. జయరాం సాక్షాత్తు కనిపించాడు. ఏమిటో మాట్లాడుతున్నాడు. అతని పెళ్ళి అవుతున్నట్టు. నేనుకూడా అక్కడికి వెళ్ళినట్టు. ఆ దృశ్యం నా కంటికి కనిపించేటప్పటికి, ఎవరో కొట్టిలేపినట్లు హఠాత్తుగా మెళకువ వచ్చింది. కళ్ళు తెరిచేటప్పటికి జయరాం ఎక్కడున్నాడు! ఏమిటో మనస్సు బాగా ఆరాటపడింది. వెంటనే అతని దగ్గరకు వెళ్లాలనిపించింది. ఆ ఆలోచనలోనే వుండిపోయాను. ఇవ్వాళ ఎట్లాగైనా వెళ్ళితీరాలనే గట్టి పట్టుదలగా వుంది. ఏ బండికి వెళ్దామా అని మథనపడుతున్నాను. ఇంతలోకి పోస్టుమన్ కవరు తెచ్చి ఇచ్చాడు. ఆత్రంగా దానివైపుకు చూశాను. కళ్ళు చెదిరిపోయినాయి. కనురెప్పలు టపటప కొట్టుకున్నాయి. కళ్ళు బాగా విప్పుకుని చూశాను. ఇంతకీ ఏమిటో కవరు! జయరాం పెళ్ళి శుభలేఖ! నా ఆనందానికి అంతేలేదు. అతణ్ణి అభినందించెయ్యడానికి తోచలేదు అమాంతం వెళ్ళి జయరాం దగ్గర వాలదామనిపించింది. జయరాం పెళ్ళి జయరాం పెళ్ళి అని గుణించుకుంటున్నాను. ఇంకా ప్రయాణానికి ఆలోచనేముంది!

రైలు దిగంగానే జయరాం అమాంతం వచ్చి నన్ను గట్టిగా కౌగలించుకున్నాడు. కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు. మేమిద్దరం ఒకరికొకరు ఎన్నో విషయాలు చెప్పుకోవలసినవాళ్ళం, ఒకర్నొకరు చూసేటప్పటికి మూగవాళ్ళమయిపోయినాము. పెళ్ళి సందడిలో అతనితో తీరికగా మాట్లాడినట్టే అనిపించలేదు. పెళ్ళి కూతురివైపుకు చూస్తుంటే, అతను నావైపుకు చూసి, అదో వింతగా మొహం తిప్పాడు. నాకేమి అర్థం కాలేదు. అయితే అతని మొహంలో ఏదో అసంతృప్తి



వున్నట్లుమాత్రం గ్రహించగలిగాను. ఆ అమ్మాయివైపే ఒకటి రెండు సార్లు చూశాను నేను అంత సులభంగా అర్థం చేసుకోలేకపోయాను. పెళ్ళి సందిట్లోకి వలెగుగా వచ్చారు జనురాం ఒకొక్కక్కర్ని పరిచయం చేస్తున్నాడు. వీరు చంద్రశేఖరం గారు, ఎం. ఏ. ఫిలాసఫీ ప్యాసయ్యారు. అని ఇంకా పూర్తి చెయ్యకముందే, చంద్రశేఖరమా అని మనస్సులో గుణించుకున్నాను. ఎక్కడో బాగా చూసినట్టు గుర్తుగ వుంది. కాని ఫలానా అని పోల్చుకోలేకపోయాను. నేను ఒక్క క్షణం చంద్రశేఖరంవైపు ఆశ్చర్యంగా చూడటం గ్రహించి. నా స్నేహితుడు ఏమిటి నీకు తెలుసా అన్నాడు. చప్పున నాకు జ్ఞాపకం వచ్చింది. చంద్రానివి కాదుటోయ్ నువ్వు అన్నాను. అతనికి చప్పున స్ఫురించినట్లుంది. ఎన్నాళ్ళకు ఎన్నాళ్ళకు అంటూ దగ్గరకు వచ్చాడు.

నేనూ చంద్రం, మాట్లాడుతున్నంతసేపు, నాకేదో ఆంధ్ర యూనివర్సిటీ మాకళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది. మాతో చదువుకున్నవాళ్ళల్లో ఎవరు ఎక్కడున్నది, ఏంపని చేస్తోంది వివరంగా చెప్తున్నాడు. ఉండి ఉండి జనా ప్రపద విషయం నీకు తెలుసా అన్నాడు. నాకు తెలీదని చెప్పటానికి కూడా కొంత ఆలోచించాను. ఓహో చాలా పెద్దకథ వుందిలే తర్వాత చెపుతాను అన్నాడు. అయినాయా మీకబుర్లు అంటూ జనురాం మా దగ్గరకు చేరాడు. కాలేజీ విషయాలు అంతేక్కడ! ఎంత చెప్పినా తరగవు అన్నాడు చంద్రం. కాస్తంత ఫలహారం చేశాము. మళ్ళీ చంద్రం, నా దగ్గరకే వచ్చేశాడు. కాలేజీ విషయాల్లోంచి, అంతరంగిక విషయాల్లోకి వచ్చాడు. నా సంగతి అడిగాడు. చెప్పేశాను. నేనుకూడా అతనిసంగతి


సరదాకు, నా మనస్తత్వానికి తగిందేమీ కాదులే, నీ దగ్గర నిజం దాచటం ఎందుకు అంటూ నా మొహంలోకి చూశాడు. నేను ఏమి మాట్లాడలేను. మళ్ళీ నా మొహంలోకి ఆదరంగా చూశాడు.

కాలేజీ రోజుల్లో వుండే తీవ్రత, నీకు

అడగాలని అతనిఉద్దేశం కాబోలు. పిల్లలెవ్వరూ నా తగలేనట్లేవుంది అన్నాను.

శంలే ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు, ఇప్పుడే ఇంటికి వెళ్ళినట్లున్నారు అన్నాడు అటూ ఇటూ చూసి.


మనం కూడా కాసేపు ఇంటికి వెళ్దాం రా అన్నాడు. జనురాందగ్గర శెలవతీసుకుని బయలుదేరాం చంద్రం ఇంటికి. తన భార్య చదువుకున్నదా అంటే చదువుకున్నది అని, అనటానికి వీల్లేదుట. అసలు బొత్తిగా చదువు రాలేదా అంటే ఆ మాట అనటానికి వీల్లేదుట. ఇట్లా మధ్యస్థంగావుండటం వల్లనే చాలా చిక్కులు వుంటాయి యిహా నా





# శుభవార్త

## మూలశంక రోగులకు




ఈ గుర్తుగలదే నిజమైనది.

## ఇప్పుడు మరల సమృద్ధిగా దొరకుతూవుంది

108 దేశాలలో వైద్యులందరూ సిఫారసుచేసిన హెడంజా. మూలశంకకు నెత్తుటి పడుటకు, చర్మపు పగుళ్లకు పెంపుడే తక్షణమైన నివారణ కలిగించును. నొప్పి, దురదలను పోగొట్టి, మంటను శీఘ్రముగా తగ్గునట్లు చేయును.

హెడంజాలో తిమ్మిరెక్కునట్లు చేయగల మందు లేవు. మరియు వస్త్రములను ఖరాబుచేయదు.

మందు షాపు లన్నిటిలోనూ దొరకును.

Z-641 A TG

# ఎప్పుడూ ఇంతే

నీ చమత్కారపు మాటలుమాత్రం మారి నాయి అన్నాడు. మేమిద్దరం చంద్రం ఇంటికి బయలు దేరాము. అతను ఒక్క క్షణం నిలబడి పోయాడు. అతని దృష్టితోపాటు నాదృష్టి కూడా దక్షిణ అటువైపుకు తిరిగింది. బిందె పట్టుకుని ఓ యువతి చరచర, దొడ్డిగుమ్మం వైపుకు నడిచిపోతోంది. బహుశా చంద్రం భార్యామో అనుకున్నాను. ఇద్దరం వాకిట్లోనే నిలబడివున్నాం. దభాలున తలుపు ఘడీమనివేసినట్లు చప్పుడు వినిపించింది. తలుపు నెట్టి లోపలకు అడుగుపెట్టాము. ఆమె గబగబ వెళ్ళిపోతోంది లోపలికి. చంద్రం ఒక్క నిమిషం నిబ్బరంగా అటు వైపుకు చూసి, దక్షిణ ఓకుర్చీ లాగి నాకు చూపించాడు కూర్చోమని.

ఏమిటో దీర్ఘంగా ఆలోచిస్తున్నట్టున్నావు అన్నాను ఏం సమాధానం చెప్తాడో అన్నట్టుగా.

'ఆ! ఏంలేదు...' అంటూ తన మనస్సును అటువైపునుంచి లాక్కోడానికి ప్రయత్నం చేశాడు.

ఇంతలోనే ఒకమ్మాయి చెంబుతో నీళ్లు తీసుకువచ్చి, నాముందు పెట్టింది. దక్షిణ ఆఅమ్మాయివంక చూశాను. క్షణంలో నా కళ్లు నిలిచిపోయినాయి. అట్లాగే చూస్తున్నాను. బాగా పరిచయస్తురాలి వాలకం. ఈఅమ్మాయిని ఎక్కడో చూశాను, ఎంత ఆలోచించినా నాకు గుర్తురావటంలేదు. నాస్మృతులు చకచక గతంలోకి చొచ్చుకు పోతున్నాయి. ఎంతో వెనక్కు వెళ్లాను. అమరేశ్వరి అను నా బాలికమీదనుంచి ఆ అక్షరాలు దొర్లి క్రిందపడ్డాయి.

## 2

నిజంగా అమరేశ్వరి!... ఆ అమ్మాయి ఇంకా ఇట్లాగే వుండిపోయిందా! ఎంతో ఆశ్చర్యం వేసింది. ఆ అమ్మాయి నన్ను చూసి నవ్వింది. నాకూ నవ్వొచ్చింది.

"ఏమిటా నవ్వు...ముందర నమస్కారం చెయ్యి అని గదమాయించాడు చంద్రం.

ఆ అమ్మాయిని చూస్తున్నంతసేపు నా చిన్నతనంలో అమరేశ్వరి నాకళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది. అచ్చగా అమరేశ్వరిలాగానే వుంది.

ఇది మా పెద్దమ్మాయి భువనేశ్వరి అన్నాడు చంద్రం, ఆ అమ్మాయిని చూపిస్తూ నాతో.

ఈ ఏడే కాలేజీలో ప్రవేశపెట్టాను అన్నాడు.

ఆ అమ్మాయి నా వంక సగర్వంగా చూసింది.

ఆ మాటల్లో అమరేశ్వరి కళ్ళు సాక్షాత్కరించినాయి. ఇంకొంచెం కళ్ళు విప్పి చూస్తుంటే విశ్వం కనిపించాడు.

చిన్నప్పుడు విశ్వం, అమరేశ్వరి, నేను కలిసి తిరుగుతూ వుండేవాళ్ళం. ఏమిటే మగవాళ్ళతో ఆటలు అంటూ ఆ అమ్మాయి తల్లి కోపపడుతూ వుండేది. ఏమైనాగాని, నేనంటేసరి, ఆ అమ్మాయి ఒక్క క్షణం ఇంట్లో నిలిచేది కాదు. అట్లతద్దినాడు, తెల్లవారుఝామున తోటి ఆడపిల్లలతో ఉయ్యాలలూగవే అని పంపిస్తే, వాళ్ళందర్నీ కాదని మాదగ్గరకు వచ్చి గుడిమెట్లకాడ మాతో గోలీలు ఆడేది. పరుగుపాటాల్లో మాతో సమానంగా వచ్చేది. దెబ్బలాటలో కొట్లాడుకొంటే మా విశ్వం గడిసాటివాడయేవాడు కాదు. మా మగవాళ్ళకంటే మీ ఆడవాళ్ళే బాగా ఆడతారే అని ఎగతాళికి ఎవరైనా అంటే ఆ అమ్మాయి పౌరుషం వచ్చేది. మగవాళ్ళేమిటి! ఆడవాళ్ళేమిటి! ఎవరికి ఆటవస్తే, వాళ్ళే ఆడతారు అని మొహం చిట్లించుకునేది.

మేమిద్దరం ఆనాడు గన్నేరు చెట్టు క్రింద కూర్చుని కబురు చెప్పుకుంటున్నాం, ఆ పూలను విప్పరిసూ.

ఊళ్ళో ఎవరివాళ్ళు, ఎవరి అమ్మాయిలు మంచివాళ్ళు. వాళ్ళు వాళ్ళవాళ్ళ పిల్లలకు ఏమేమి చేస్తున్నారో అని తర్కించుకుంటున్నాం. ఊళ్ళో వాళ్ళ విషయం మాట్లాడుకున్న తర్వాత, తనవిషయం చెప్పటం మొదలుపెట్టింది. మా నాన్న చాలా మంచివాడు. నేను ఎక్కడికి వెళ్ళినా, ఏంచేసినా, ఏమీ అడగడు. నాకు ఏది కావాలంటే అది కొనిపెడతాడు. మా అమ్మ ఎప్పుడూ నన్ను ఏదో ఒకటి అంటూనే వుంటుంది. నన్ను ఎక్కడికీ వెళ్ళనీదు, ఏమీ చదువుకోనీదు. ఎప్పుడైనా అంతగా బుద్ధి పుడితే సరోజిని ఇంటికి వెళ్ళి కాసేపు ఆడుకురా అని పంపిస్తుంది. ఆ అమ్మాయిని చూస్తుంటే నాకు ఒళ్ళు మండుకొస్తుంది. ఒక్క ఆట రాదు, గబగబ నడవను కూడా నడవలేదు. కొంత నయం. నేను వెళ్ళినప్పటినుంచి ఏమిటో ఏమిటో చెపుతుంది. ఆడపిల్లలట బజార్లవెంబడి తిరిగి గంతులు వెయ్యకూడదని వాళ్ళమ్మ చెప్పిందట. అదేమో నాతో చెపుతుంది. ఎందుకు మీ స్నేహితురాళ్ళంతా ఇంతే! ఎక్కడికీ కదలిరారు. ఎప్పుడూ ఇంట్లోనే వుండిపోవాలంటారు. అసలు ఈ ఆడవాళ్ళు అంతే! నాకు వాళ్ళతో ఆడుకో బుద్ధిపుట్టదు... చెపుతూ చెపుతూ దప్పున ఆపేసి నా కళ్ళల్లోకి చూసింది.

నువ్వు విశ్వానికి చెప్పకుండా ఉంటే నీకోమాట చెపుతాను అన్నది

నువ్వు చెప్పనంటే నేను చెపుతానేమిటి అన్నాను బింకంగా.

'అ! ఏంలేదు విశ్వంతో ఆడుకోవద్దని మా అమ్మ అన్నది. వాడు ఒట్టి పోకిరివాడు అన్నది; పోకిరివాడంటే ఏమిటి...?' నవ్వుతూ నా వంక చూసింది.

నాకూ తెలీదు అన్నాను.

'అంతేనా! అయితే మా అమ్మనే అడుగుతాను' అన్నది పెదిమ విరుస్తూ.

నేను ఏమీ మాట్లాడలేదు.

అప్పటికి అమరేశ్వరికి పన్నెండేళ్ళు వచ్చేవనా అనుకుంటా. ఆ అమ్మాయిని చూస్తుంటే నాకేమిటోగా అనిపించేది. విశ్వం అప్పుడప్పుడు నా చెయ్యిగిల్లి, అమరేశ్వరిని చూపిస్తూ కొంటెగా నవ్వేవాడు. దప్పున అటువైపు ముఖం తిప్పి తలవంచుకునేవాడ్ని. ఆ అమ్మాయికూడా కొంటెగా నవ్వినప్పుడు నవ్వేది. ఒక్కొక్కప్పుడేమో, ఏమిటా నవ్వటం చెపుతే ఆపండి. లేకపోతే నేను వెళ్ళిపోతానంటూ కోపంగా చూసేది.

ఒకనాడు సాయంత్రం అయిదు దాటింది. ఆ అమ్మాయి వాళ్ళింటి గుమ్మం ప్రక్కన చాటుగా నిలబడి పొంచి చూస్తున్నాం, విశ్వం, నేనూను. ఆనాడు ఊళ్ళోకి వెళ్ళి, మేము ముగ్గురం దేవుని ఎదుట కొన్ని ప్రమాణాలు చేద్దామనుకున్నాము. ఎంతసేపటికీ అమరేశ్వరి గదిలోనుంచి రానేరాదు.

పాపం వాళ్ళమ్మ చివాట్లు పెడుతోంది. ఆ అమ్మాయి వెక్కి వెక్కి ఏడుస్తోంది.

'ఎన్నిసార్లు చెప్పినా ఆ మగవాళ్ళతో ఆటలేమిటంట! ఇరుగు పొరుగున ఎంతమంది ఆడపిల్లలు లేరు. వాళ్ళెవ్వరైనా మగపిల్లలతో కలిసి ఆడుకుంటుండగా నువ్వు

> నాటక రంగం నుండి సినిమా లోకి ఫేమస్ అయిన నటునొకని ఒక విలేఖరి ఇంటర్వ్యూ చేస్తూ, "సినిమాలో ఎదుట ప్రేక్షకులు ఎవరూ ఉండరు కదా మరి మీరు నటించడం కొంచెం కొత్తగా వెల్తిగా లేదా" అని అడిగాడు.
>
> "అదొక్కటేముంది స్టేజిమీద కూడా బాగా అలవాటే. మొన్ననే షేక్స్పియరు నాటకం కూడా" అన్నాడు నటుడు.

చూశావా అంట! నీకేవిధంగా చెపుతే అర్థమవుతుందో నాకు తెలీకుండా వుంది. అద్దం ముందర నుంచుని నీ రూపు చూసుకో నీకే తెలుస్తుంది... ఇంకా ఇంకా ఏమేమో అంటోంది.

నేనేం చేశానేమిటి! నన్ను ఊరికే తిట్టిపోసావు నాన్నగారిని చెపుతాను అంటూ అమరేశ్వరి కంటనీరు పెడుతూనే వున్నది.

'నాన్నగారొస్తే, నన్ను చంపి పాతరేస్తారా! గానీ వారిదగ్గరే చెప్పుకుంటావా.' అని హుంకరిస్తోంది.

అమ్మా అంటూ బావురుమంది.

పిచ్చిపిల్ల నీకు తెలీదమ్మా! ఇన్నాళ్ళ రీతి వేరు ఇకనుంచైనా నామాటలు విని నువ్వు మగవాళ్ళతో ఆటలు మానెయ్యి ఎవరైనా చూస్తే ఏమనుకుంటారో తెలుసా! ఒట్టి గడుగ్గాయిపిల్ల అంటారు... అని బతిమాలుతోంది.

ఆ సాయంత్రం అమరేశ్వరి రానూ లేదు, మేము ప్రమాణాలు చెయ్యనూ లేదు. మర్నాడు ఇంటిగుమ్మం కదిలినట్లు లేదు. ఇంట్లోనే వెక్కి వెక్కి ఏడుస్తూ కూర్చుండిదట.

నా ఎదుట కూర్చుని ఏడుస్తుంటే ఏం ప్రయోజనం కాని, నీ ఇష్టం వచ్చినట్టే చెయ్యమ్మా అని వాళ్ళతల్లి అన్నంపెట్టి పంపించిందట

మా ఇద్దరి ఎదుట కూర్చుని, మోకాళ్ళమీద తల ఆనిచ్చి కళ్ళు పైకెత్తి, కనుపాపలు తిప్పుతూ నా వంక చూసి ప్రశ్న అడగనా అన్నది అమరేశ్వరి.

అడుగు అన్నాం.

సమాధానం చెపుతారా మరి అన్నది ఆలోచనగా ఆగి.

తలలూపాము.

గడుగ్గాయంటే ఏమిటని అడిగింది.

మేమిద్దరం ఒకరి మొహం ఒకరు చూసుకుని భుజాలు ఎగరేశాం.

గడుగ్గాయంటే ఏముంది! ఒట్టి అల్లరి కోరన్నమాట.

'కాదు...'

కాకపోతే మరేమిటో నువ్వు చెప్పు.

ఏమో నాకసలు తెలీదు. మీరే చెప్పాలి. నాకు తెలుస్తే మిమ్మల్ని అడుగుతానేమిటి! అన్నది నవ్వుతూ.

మేము ఇంతకంటే చెప్పలేమని ఒప్పుకున్నాం

మా అమ్మ నన్ను గడుగ్గాయి అన్నది అంటూ నవ్వింది. గిరుక్కున తిరిగి వెళ్ళిపోయింది.

నేనూ, విశ్వం చాలాసేపటిదాక కూర్చొని, అమరేశ్వరినిగురించి, ఇంకా ఇతర ఆడపిల్లలను గురించి బాగా చర్చించుకుని, ఒకరి అజ్ఞానానికి ఒకరు సంతృప్తి పడ్డాము.

ఒకనాడు గుళ్ళో విశ్వం, నేనూ కూర్చుని

# ఎప్పుడూ ఇంతే

వున్నాం. వెనకాలే అమరేశ్వరి వచ్చి, మా ఇద్దర్నీ అమాంతం ఉలిక్కిపడేటట్లు చేసింది. వెనక్కి తిరిగి చూశాను. నా కళ్ళు అట్లాగే నిలిచిపోయినాయి. విశ్వం ఆశ్చర్యంగా చూశాడు. ఈ సారి అమరేశ్వరికి నిజంగా సిగ్గు వేసినట్లుంది. తలవంచుకుని చేతులు రెండూ కట్టుకుని మెల్లిగా వెళ్ళిపోయింది. నిజంగా అమరేశ్వరిలో మార్పువచ్చింది. పెద్దదవుతోంది అనుకున్నాం. మా కళ్ళు రుజువన్నది. ఎవరిదోవన వారు ఏమీ మాట్లాడకుండా వెళ్ళిపోయినాము.

## 3

మర్నాడు ఉదయం ఎనిమిది గంటలకు మామూలుగా నేను, బజారునుంచి తిరిగివస్తుంటే వాకిట్లో గుమ్మంలో నిలబడి. నావైపు చూస్తూ, ఇప్పుడు నవ్వు నన్ను చూసి అన్నది అమరేశ్వరి.

నేను విశ్చేష్టుణ్ణయి పోయాను. అట్లాగే ఆ అమ్మాయివంక చూస్తూ నిలబడ్డాను, నీలంరంగు పరికిణీ కట్టుకుంది. పసుపు పచ్చజాకెట్టు తొడుక్కుంది. తెల్లటి మల్లు పమిట వేసుకుంది. అమరేశ్వరి ఒక్క రోజులో ఎంతో పెరిగినట్లనిపించింది. ఆ అమ్మాయివైపు చూడటానికి భయపడ్డాను. చరచర విశ్వంఇంటికి వెళ్ళాను.

ఒరేయ్ విశ్వం. అమరేశ్వరి పెద్దదయిపోయింది. చాలా పెద్దదయిపోయింది. మనం గుర్తుపట్టేటట్టు లేదు. ఒక్క రోజులో పెద్దదయిపోయిందిరా అంటూ ఆశ్చర్యంగా అతనివైపు చూశాను.

ఏమిటోయ్ నువ్వనేది నాకేమీ అర్థం కావటం లేదన్నాడు. నీ కళ్ళతో చూస్తే, నీకే అర్థమవుతుంది అన్నాను.

ఆ సాయంత్రం మా కంటే ముందుగానే గుడిమండపంమీద కూర్చుని వుంది. మమ్మల్ని కొంచెం దూరంనుంచే చూసి నవ్వటం మొదలు పెట్టింది.

ఇవ్వాళ్టినుంచి మిమ్మల్ని చూసి నవ్వుతాను. అంటూ పకపక నవ్వటం మొదలెట్టింది.

విశ్వం బిత్తరపోయాడు.

ఏం! నేను ఇవ్వాళ కొత్తగా వున్నాను కాదు అంటోంది పమిట సవరించుకుంటూ.

నాలో నాకు ఆలోచనలు వస్తున్నాయి. అదివరకు మాదిరిగా అమరేశ్వరితో కబుర్లు చెప్పటానికి వీలుండదు. అంతసేపు మనదగ్గర కూర్చొనూ కూర్చోదు. ఆ అమ్మాయి కూర్చున్నా మనం కూర్చోలేము. నేను మగవాణ్ణి, ఆ అమ్మాయి ఆడది. నాలో ఏమిటో గుణించుకుంటున్నాను.

కోతికొమ్మచ్చులు ఆడటం మానేశాం. చదరపట్టె మరిగిపోయింది. గోలీలు పగిలిపోయినాయి. ఇప్పుడు ఆ అమ్మాయితో మాట్లాడాలంటే మాటలు తడుముకోవాలసి వస్తోంది. ఏం మాట్లాడాలో అర్థం కావటం లేదు. ఒళ్ళు జలదరిస్తోంది. నిటనీలువుగా ఆ అమ్మాయిని చూడాలంటే ఎంతో బెరుకుగా వుంది. అసలు ఆ అమ్మాయి రావటం కూడా క్రమక్రమంగా తగ్గిపోయింది. ఈ మధ్య మేము కలిసికూడా చాలా రోజులయినట్లనిపించింది.

ఆనాడు గుడి ధ్వజస్తంభం దిమ్మమీద కూర్చుని ఆకాశదీపం చూస్తున్నాను. గాలికి ఆకాశదీపం అటూ ఇటూ కదులుతోంది. పైకి అంత ఎత్తు చూస్తుంటే అప్పటికి ధూమంతో కదిలిపోతున్నట్లనిపించింది— కళ్ళు తిరిగినట్లయినాయి. చప్పున కళ్ళు దించుకుని విశ్వం వైపుకు తిరిగాను. విశ్వం అని రెండుసార్లు పిలిచాను. ఏమీ మాట్లాడలేదు.

ఏమిటి అట్లా వున్నావు అన్నాను.

మా అమ్మ, ఇవ్వాళ అమరేశ్వరి వంటికి పేరంటానికని వెళ్ళింది అన్నాడు ముక్తసరిగా.

అవును మా అమ్మ వెళ్ళింది అన్నాను.

అమరేశ్వరి ఈ మధ్య కనిపించటం మానేసింది. ఊళ్ళో వుందా! ఏ ఊరైనా వెళ్ళిందా అన్నాడు.

ఊళ్ళోనే ఉన్నట్టు విన్నాను అన్నాను.

ఓహో విన్నావే! అంటూ నవ్వుతూ లేచాడు, ఇంటికి వెళదాంలే అంటూ.

నా మనస్సులో మేము అమరేశ్వరిని గురించి ఆలోచించుకుంటూ తలో త్రోవన వెళ్ళిపోయాము.



చిత్రం: ఎం. రామస్వామి, ఏలూరు.

శనివారం, అమరేశ్వరి గుళ్ళోకి వస్తుందని తెలిసి. మేము ముందుగానే అక్కడికి వెళ్ళాము. మా ఇద్దర్నీ చూసి నిశ్చేష్టురాలయి పోయింది. చప్పున రెండు చేతుల్తో కళ్ళు మూసుకుంది. మమ్మల్ని చూడటానికి సిగ్గుపడ్డట్లనిపించింది ఆ అమ్మాయిని చూస్తుంటే, నా ఊహలు, నా ఆలోచనలు తమాషాగా మెలికలు తిరగటం మొదలు పెట్టినాయి.

మొదటినుంచి ఆడపిల్లలతో చనువుగా తిరగటం అలవాటు లేక పోవటం. ఇప్పుడే మొదట మాదగ్గరకువచ్చి బాహాటంగా కబురు చెప్పటానికే మన తిప్పలు ఎక్కువయిపోయినాయి. ఈ ఇరకాటంలో పడి, చాలా బాధపడుతున్నట్లు ఆ అమ్మాయిని చూస్తుంటేనే తెలుస్తోంది.

ఓ నాడు నిర్భయంగా గబగబవచ్చి మా దగ్గర కూర్చుంది. కళ్ళు మాటిమాటికీ తుడుచుకుంటోంది. కళ్ళు చూడబోతే బాగా ఎర్రబడ్డాయి. మొహం కందిపోయింది. కొంచెంగా ఆయాసపడుతోంది.

నాకేమీ అర్థం కాలేదు. ఇంతఇదిగా ఎందుకు వుందా అని ఆలోచనలో పడ్డాను.

'నిన్ను వదిలిపెట్టి వుండలేను' అంటూ బావురుమని ఏడ్చింది.

నాకేం తోచలేదు. ఎటూ ఓదార్చాలో అర్థం కావటం లేదు. ఆడపిల్ల వయస్సులో వున్నది. ఇలాంటి అనుభవం ఇది మొదటి సారి.

'అమరేశ్వరీ! ఏమిటిది?' అన్నాను చింతగా.

నా రెండు చేతులు పట్టుకుంది.


'మేము ఈ ఊరునుంచి వెళ్ళిపోతు న్నాం. ఇక్కడ మా నాన్న ఉద్యోగం అయిపోయిందట...' తడబడుతూ కళ్ళ నీళ్ళు పెట్టుకుంది.

నాకు గుండె ఆగినంతపనయింది. నువ్వు ఈ ఊరునుంచి వెళ్ళిపోతున్నావా! అంటూ ఆశ్చర్యంగా మనస్సులోనే అనుకున్నాను.

అమరేశ్వరి, రెండు చేతుల్తో మొహం కప్పుకుని వెక్కివెక్కి ఏడుస్తూ, గబగబ వెళ్ళిపోయింది. ఎంత పిలిచినా పలకలేదు.

సాయంత్రం సుమారు ఆరుగంటలకు రెండుబళ్ళువచ్చి నిలబడ్డాయి. సామాను ఒకబండీలో ఎక్కిస్తున్నారు. రెండో బండీలో అమరేశ్వరి తల్లిదండ్రులు కూర్చు న్నారు. ఆ అమ్మాయి ఏడుస్తూనే వుంది. బళ్ళు రైలుస్టేషను చేరాయి. ప్లాటుఫారం మీదకువచ్చి తత్తరపాటుగా అటూ ఇటూ కలయచూస్తోంది అమరేశ్వరి. నేను ఆ

(46- వ పేజీ చూడండి)




"ఎల్లప్పుడూ సకాలపు తాజాగా నుండునది" మిడ్‌లాండ్

**Midland**

మిడ్‌లాండ్ కోరిన ఇరువది-ఏడు రకముల పండ్లు, కాయగూరలు, జామ్‌లు, జ్యూస్‌లు, జెల్లీస్‌ను సమకూర్చు చున్నది. డబ్బీలలో వచ్చే ఆహారములు ఇంత కంటె మంచివిలేవు.
దేశమంతట్లో చాలా గొప్ప స్టోర్సు వారు అత్యుత్తమమైనవి సేకరించ గలరు!

అది మిడ్‌లాండ్ దేనా అని చూచుకోండి

| తయారు చేయువారు: | పోర్ట్ డిస్ట్రిబ్యూటర్లు: |
| --- | --- |
| ది మిడ్‌లాండ్ ఫ్రూట్ అండ్ వెజిటబుల్ ప్రోడక్ట్సు (ఇండియా) మధుర | కార్న్ ప్రోడక్ట్సు కో. (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి |

భారత దేశమునకు ఏజెంట్లు: ప్యారీ అండ్ కో. లిమిటెడ్.

# ఎప్పుడూ ఇంతే

(28-వ పేజీ తరువాయి)

అమ్మాయి దృష్టికి తగలలేదు అట్లాగే నిల బడి వుంది. రైలు వచ్చేసింది.

కొంచెం దగ్గరగా వెళ్ళి 'అమరేశ్వరీ' అన్నాను. తప్పున నా మాట విని అప్రయత్నంగా వెనక్కు తిరిగింది. కళ్ళు పెద్దవి చేసుకుని నా వైపు చూసింది. నా పరిచయం గుర్తు రాలేదు. విశ్వానికి, నా కళ్ళు నిండినాయి. నేను ఏమీ మాట్లాడలేదు. ఆ మూగవేదనలోనే ఒక గ్గుక్క అంచేసు కున్నాం అమరేశ్వరి రైలెక్కింది, రైలు కదిలింది. నా ఒళ్ళు వణికింది గుండె దడ దడా కొట్టుకుంటోంది రైలు మా యిద్దరి మధ్యవున్న దూరాన్ని చూస్తూ చూస్తుండగానే పెంచుకుంటూ పోతోంది.

అదే చివరిసారి నేను అమరేశ్వరిని చూడటం. తర్వాత చాలా రోజుల దాకా కళ్ళలోకి వచ్చికూర్చుని ఏదో పలకరిస్తూ వుండేది. కాల ప్రవాహంలో ఆ స్మృతులు పల్చనయి పోయినాయి.

మళ్ళీ ఇవ్వాళే ఆ అమరేశ్వరి రూపాన్ని చూడగలిగాను. తప్పున మళ్ళీ ఈ ప్రపంచంలోకి వచ్చిపడ్డాను.

చంద్రం, భువనేశ్వరిగురించి చెప్తున్నాడు. ఇంతలోకి 'వదినా' అంటూ, వాకిట్లోంచి ఓ కేక వినిపించింది. తప్పున వెనక్కు తిరిగాను. ఇరవైయేళ్ళ కుర్రాడు తెల్లని బుష్‌షర్టులో ఊగిసలాడిపోతున్నాడు.

'ఆ!' అంటూ భువనేశ్వరి ఒక్క గంతు వేసింది.

'అమ్మాయ్!' అంటూ లోపల్నించి కేక వినిపించింది.

భువనేశ్వరి క్షణంలో ఆగిపోయింది. ఇంట్లోకి వెళ్ళింది. తల్లీ కూతురికీ ఘర్షణ జరుగుతోంది.

ఒకటి రెండు నిమిషాలు ఆగి చంద్రం వీధిగుమ్మంలోకి వెళ్ళాడు.

'ఎప్పుడూ గోలే రాణీ ... ఆడపిల్ల లైతే ఏమిటి! కేవలం ఇలా నాలుగు గోడల మధ్య, వంటింట్లో మగ్గిపోవాల్సిందే నంటావా! ఇట్లా నలుగురితో తిరుగుతూ వుంటే నీకెప్పుడో ఓనాడు నాన్న పెత్తనం తప్పి పడుతుంది.' చరచరా భువనేశ్వరి చెయ్యి పట్టుకుని తీసుకువచ్చాడు, చంద్రం.

నాకు తిరిగి స్మృతులు కళ్ళల్లోకి వచ్చాయి. ఇక్కడ భువనేశ్వరిని చూస్తున్నాను. నాకు గట్టి నమ్మకం ఏర్పడింది. ఆ ఆలోచన నా మెదడులోకి రాగానే ఒళ్ళు ఝల్లుమంటోంది. తీవ్రంగా బాధపడిపోతున్నాను.

చంద్రం లోపలికి వెళ్ళి ఫలహారం తీసుకు వచ్చాడు.

ఇప్పుడే కాదుటోయ్ మనం తీసుకున్నది, అన్నా కూడా పట్టుపట్టాడు. 'ఏమిటో ఆలస్యం! కాఫీ తీసుకురా' అంటూ పెద్ద కేక పెట్టాడు, చంద్రం. పాపం ఆమెగారు ఇక్కడికి రావటానికి వేస్తున్నావని సందేహిస్తాంది గాబూలు, చంద్రానికి నదురూ బెదురూ లేదు.

ఏం ఫరవాలేదులే, మా చిన్ననాటిస్నేహితుడే. తీసుకురా అన్నాడు.

పాపం ఆమె కాఫీ పట్టుకొస్తోంది. తల పూర్తిగా వంచేసుకునే వుంది. చంద్రంఏదో అనటంతో దభాలున తలెత్తింది,

## 4

నా కళ్ళు నిలిచిపోయినాయి.

నా చిన్ననాటి అమరేశ్వరి!

ఆమె ఒళ్ళు కదిలిపోతోంది. రెండు క్షణాలు నిబ్బరంగా మౌనంగా వుండిపోయాము.

చంద్రం మా ఇద్దరివైపుకు చిత్రంగా చూపులు చూస్తున్నాడు. పాపం ఏమనుకున్నాడో ఏమో! నేను అతనితో ఏం చెప్పాలో అర్థం కాలేదు. చాలా మథనపడిపోయాను. అసలు ఏమీ చెప్పకుండా వుంటేనే నయమనుకున్నాను ఒకక్షణంలో.

అమరేశ్వరి రెండు కప్పులు అక్కడ పెట్టేసి, ఎంతో భయంగా, ఆవేదనగా లోపలికి వెళ్ళిపోయింది. అంతా చూస్తున్న చంద్రం నాతో ఏమీ అనలేకపోయాడు.

యాంత్రికంగా లేచాను. వెళ్ళొస్తాను అంటూ రెండు మూడుసార్లు తడబడ్డాను నామనస్సు నా స్వాధీనం చేసుకుందామని ఎంతో ప్రయత్నం చేశాను. నా కళ్ళు అటూ ఇటూ తిరుగుతున్నాయి. మళ్ళీ ఇంకోసారి అమరేశ్వరి ఇటువైపుకు వస్తే బాగుండుననుకున్నాను. ఆ కారణంగా చంద్రం కలవరపడుతున్నట్లున్నాడు. నేను వెళుతున్నానని చెప్పినా కూడా చంద్రం కుర్చీలోంచి లేవలేదు. పూర్తిగా అలిసిపోయినట్లు కనిపిస్తున్నాడు, తీవ్రంగా ఆవేదనపడుతున్నాడు. కాని నేనుతీవ్రంగా కలవరపడిపోతున్నాను. ఎట్లాగైనా సరే మళ్ళీ ఒకసారి అమరేశ్వరిని చూడాలని గట్టిపట్టుదలగా వుంది. నాకు ఈకోరిక కలిగిందంటే, నామనస్సు చాపల్యము వల్లే గాని అమరేశ్వరి దోషమేమీ లేదు. కాని చంద్రం మొహం చూస్తుంటే నాకు భయంగా వుంది. అతను అనవసరంగా అనుమానపడుతున్నట్లున్నాడు. కాని నేనేమి చెయ్యలేను.

అయితే ఒక్కటే మాత్రం నేను చెయ్య కలిగింది వుంది, మళ్ళీ అమరేశ్వరిని చూడాలనే కోరిక చంపుకోవటం. చంద్రంకోసం ఆకోరిక మాత్రం అణచుకున్నాను అంతే!

★


అనుకోకుండా అతిథులు వచ్చినప్పుడు...





వారికి సాటిలేని సత్కారం

మిచెల్స్
కిసాన్ పానీయాలు
ఆరంజి స్క్వాష్ - లెమన్ స్క్వాష్ - లెమన్ బార్లీ - ఆరంజి బార్లీ - మామిడి స్క్వాష్ - గ్రేప్ ఫ్రూట్ స్క్వాష్ - లైంజూస్ కార్డియల్ మొదలైనవి.

మధురమైన ఈ పండ్ల పానీయం వారికెంత బాగుంటుందో మీరే తెలుసుకోవచ్చును. మంచి పండ్ల రసాలతో చేయబడిన ఈ పానీయాలను సంవత్సరం పొడుగునా సేవించవచ్చును. ఇవి మీ కుటుంబానికికూడ తగినవి. ప్రతి ఆదివారం తప్పకుండ తీసుకోండి. ఎల్లప్పుడు ఒక సీసా ఇంట్లో వుంచుకోనండి.

పండ్లు, కాయల ఉత్పత్తులకు భారత ప్రభుత్వంచే జరుపబడిన అఖిలభారత ద్వితీయ పోటీ ప్రదర్శనంలో కిసాన్ తయారుచేసిన పానీయములకు ఒకటవ రెండవ బహుమతులు ఇవ్వబడినవి.




కిసాన్ ప్రొడక్ట్సు లిమిటెడ్, బెంగుళూరు.